సామంతం

పూసపాటి కృష్ణంరాజు

ఊరేసలు దించిన మఱ్ఱిచెట్టు సుబ్బరాజు గారి కళ్ళాన్నంతా ఆవరించుకొని వుంది. రాజుగారి గేదె పాలంగట్టున దొర్లుతుంది. పడమట కొండల్లో సూర్యుడు పొంచుంటున్నాడు. వెంకడు గరువుమీద గీకి తెచ్చిన పచ్చపరకలు కళ్ళంలో కూర్చుని మట్టి దుళ్ళగొడుతున్నాడు. అదే వేళకు సూర్యుడెప్పుడూ ఆ కొండకొసకు చేరుకోవడం, వెంకడు కళ్ళంలో గడ్డిపరకలు దుళ్ళగొట్టి, పశువులను మర్రిచెట్టు వేళ్ళతో కట్టి కాస్త కాస్తన్ని పరకలు వేసి దువ్వడం యథాలాపంగా జరిగేది.

కానైతే రెండు రోజులయింది వెంకడు కళ్ళానికే వెళ్ళలేదు.

ఆ గ్రామంలో రాజులు మొఖాసాదార్లు. రెండు పుంజీలిళ్ళుంటాయి, వాటిని లోగిళ్ళంటారు. ప్రతీ లోగిటికీ చుట్టూ చిన్న ప్రహరీగోడలు, ఆ గోడలన్నీ మట్టిగోడలే, వాటిమీద పోసిన శ్రావణీ వర్షాలకు కరిగిపోయిఉంది. అక్కడక్కడ తిరగబడ్డ బోడి గోడల్ని మళ్ళీ మరామత్తు చేసుకోనే లేదు.

వెంకడి చిన్నతనంలో ఆ ఆవరణలనిండా మైసూరెడ్లూ, కాశీ గేదెలూ, ఒంగోలు దూడలూ వుండేవి. యిప్పుడో! కళ్ళంలో నాలుగు జతలు బక్కలయినా పుష్టిగా కనుపించడం లేదు. మొఖాసాదార్ల దొడ్లన్నీ ఎందుకలా క్షీణించిపోయాయో అర్థం అవడం లేదు.

వెంకడు సుబ్బారాజుగారి సేరీలో పాలికాపుతనం చేస్తున్నాడు. కొడుకు గురవడు పట్టుమని పదేళ్ళయినా నిండలేదు. పెంకి గుంటడు కొబ్బటి సామ్మళ్ళి (గొడ్లు) తిరగ్గొట్టుకొస్తున్నాడు. తండ్రి పేరే పెట్టుకున్నాడు. కొడుకు నప్పుడప్పుడు తూకలేస్తూ వుండేవాడు.

"రంగాన్ని బరమాదానితో ఏడిసివాడు నీ తాత. కొన్నబ్బులైనా వొట్టుకు రానేగ, పైగా వొట్టుకొచ్చిన బొక్కసాలు రెండూ రాజుగోరి బాకీ తీర్చడానికే వొచ్చినై కావు, ఏ పొద్దు కూలిసేత్తే ఆ పొద్దే వొల్లకతాగి తందనాలాడోడు, నువ్వూ ఆడ్నాగే కొలుసుకుతిందావని నూస్తన్న వేటేయ్" అని గసురుతూ వుండేవాడు.

వెంకడి తల్లీ తండ్రీ చనిపోయేరు. పెళ్ళాం కాపురానికొచ్చి పన్నెండేళ్ళయింది. యిప్పుడు నలుగురు పిల్లలు, అంతా మొగ గుంట్లు, గంగి కూడా సేరీలో ఎనకపాటు చేస్తుంది. నూర్పని గింజలు మట్టించి, గాలి పోత పోసి గరిశలో గింజలన్నీ ఎత్తి రాజుగారి లోగిట్లో వప్పజెప్పేడు. గంగి పొద్దస్తమానం కళ్ళం అంతా తుడిచి బెడ్డల్లో రాలిన ధాన్యపుగింజలను గుడ్డతో వత్తుకుని ఏరితెచ్చుకుంటే, ఏడుంగింజ లయ్యాయి. కమ్మగా వరికూడొండి, పరిగెల పులుసుతో తల్లీ పిల్లాద్రీ తిని, మురిసిపోయేరు.

వెంకడి పితృ పితామహులు పాలికాపు పనే చేశారు. యింక చెయ్యగలిగింది లేదు పొట్ట గడవాలంటే పాలికాపు పనే చెయ్యాలి - కానైతే ఏ తప్పూ లేకుండా కాస్త ఆలస్యంగా సేరీలో కొచ్చేడని రంగబాబు వెంకడిని పశువుని బాదినట్టు కొడితే సహించగలడా!

అందుకే వెంక డుండిపోయేడు. పాలికాపుతనం మానేశాడు. సుబ్బరాజుగారితో చెప్పుకున్నా వినందే.. తలపోటు, జ్వరంతో వళ్ళు కాలిపోతుంటే, వెళ్ళలేక వెళ్ళలేక వెళ్ళేడు. అందుకోసం కొడతాడా!

రంగబాబు వేషాలన్నీ తనే దాచిపెట్టేడు. పాలీపేటలో వున్న "నూరి"ని బారామాసి తోటకు తీసుకు రమ్మని తనకి చెబుతాడా! అప్పుడే అన్నాడు.

"పినబాబుగోరూ, మీకు సుండెత్తేసిన పనెగాని, ఎంత పాలికాపునైనా అలాటి పని సెయ్యమని సెప్పొచ్చటండీ? నేనేటి మీ కంత యవారంగా కొనొస్తున్నా నా! నా కళ్ళముందు పుట్టినోరు... రానియండి పెదరాజుగోర్ని, ఆరితో సెప్పి మీ యాపారం కట్టిస్తాను." అంటే రంగబాబు అప్పటికి బ్రతిమాలి తండ్రితో చెప్పొద్దని వొట్టేయించుకున్నాడు, వెంకడు ప్రమాణికం చేసేడు. ఆ విషయం సుబ్బరాజుగారితో చెప్పనేలేదు ఆ కోపం వుంచుకున్నట్టుంది, అందుకే కొట్టేడు. అయినా వెంకడ్ని సుబ్బరాజుగారు కళ్ళందిబ్బ త్రొక్కొద్దన్నారు. అంత ఖచ్చితంగా చెబుతారా! అందుకే వెళ్ళలేదు మాలపల్లె గుడిశలో నులక మంచం మీద పడి దొర్లుతున్నాడు.

మాలపల్లెలో జనం వుండే వేళకాదు. అంతా కూలీ నాలీ చేసుకు నేందుకుపోయేరు. గంగి చేతి గుంటడిని, చిరిగిన కోకతో ఉయ్యాలగట్టి, చూరుకి వేలాడేసింది. వేలాడేసి, పొయ్యిలోకి తొక్కరి తెచ్చుకోవడం కోసం ఎక్కడికో వెళ్ళింది.

వెంకడు నక్కలో కూర్చుని ఏం చెయ్యడమా అని ఆలోచిస్తున్నాడు. వెంకడు కూడా ఆలోచించగలడా!

వీధిలో గుంటలంతా ఒక్కసారి వెంకడి గడిశలో దూరేరు. దూరుతూనే, "ఎంకా, ఎంకా!" రాజగోర్లొచ్చి జంతిలో వున్నారె, నిన్ను పిలమన్నారోయ్. అని కేకలేసేరు. వెంకడికేమీ అర్థం కాలేదు. లేసి గుడ్డ సర్దుకుని గుడిసెముందు కొచ్చేడు. రాజులంతా గుడిసెముంగుకు రానేవచ్చేరు.

పెదబాబు చర్‌మని వెంకడిగుడిశెకి దూరేడు. అక్కడంతా వెతికేడు ఏముంది? నాలుగు మురికిపాతలు రెండు చింకిగోనెలు కూటికుండా అంబటి దాకాను.

గంగి తెచ్చుకున్న గింజల్లో యింకా యిద్దుంగింజలవరకూ మట్టిజాడీ అడుగున వున్నాయి. పెదబాబు వాటినికూడా కలికి చూసేడు. అన్నీ చూసి పెదవి విరుస్తూ జంతిలో కొచ్చేడు. చిన్న పిల్లలంతా విస్తుపోయి చూస్తున్నారు. వెంకడి పిల్లలిద్దరూ ఎక్కడో గోర్జలో మట్టిగూళ్లు కడుతూ ఆడుకుంటున్నారు

వెంక డిప్పుడు దొంగ. జగన్నాధరాజుగారియింట్లో వస్తువలు పోయేయి. అందుకే వెంకడిల్లంతా తనిఖీ చేసేరు.

"ఎక్కడ పాతిపెట్టేవో చెప్పు? లేకపోతే దుమ్ము లిరుగుతాయి" అని సూరపరాజుగారు గదమాయించేరు.

"నాపిల్లలమీన వొట్టేసి నానేపాపం ఎరగనుబావూ యిన్నేల్లబట్టి చేరీల్లో మెసులు

తెలుగు ఆంగ్లభాషా బోధిని



తెలుగు చదువతెలిసినవారెల్లరు ఈపుస్తకంతో ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషుభాష సులభంగా చదువను, వ్రాయను, మాట్లాడను, ఉత్తరప్రత్యుత్తరాలు జరపడం నేర్చుకోవచ్చును. ఒక పెద్దక్యాలికో బైండు పుస్తకం రు 5/ వి. పి రు 1 2 0.

కొక్కోకము: ఇది అసలైన కొక్కోక గ్రంథము. ఫోటోలతో నున్నది— రు 1/- వి. పి. రు. 0 12-0.

Vani Book Depot. P. B. No. 239, Madras 1.

బుద్ధవిగ్రహం (బరోడా)
ఫొటో: టి. బి. కృష్ణరావు—బరోడా.

★ సామంతం ★

కొస్తున్నాను ఏనాడన్నా ఎంకడిలాటోడని యిన్నారా?" అన్నాడు వెంకడు.

"రోజులెప్పుడూ ఒక్కలాగేవుంటాయా ఏదో పాడుబుద్ధి పుట్టింది. అయిందేదో అయింది యిచ్చేద్దూ" అని రుద్రరాజుగారు వెంకడిమేలుకోరి చెప్పేరు.

"అన్నీ తెలిసినోరు తమరలాగంటేనా నే గాతంలో దూకనుబావూ! నాను తియ్యనే దంటే...." అన్నాడు.

"నువ్వెన్ని చెప్ప లాభంలేదు అర్ధరాత్రి వేళ గోర్జిలో ఒక్కడివి ఏంచేస్తున్నావు? బాబడిగితే నసుగుతూ జవాబు చెప్పావట కదూ. అసలు రాత్రి నువ్వెందుకాలోగిటి కైపువెళ్లేవు? వీడినిక అడిగి లాభంలేదు కళ్ళానికి యీడ్చుకురండి అక్కడ చెప్పి స్తాను" అని సూరపరాజుగారు ఆజ్ఞాపించి చేపాటికర్ర బుజాన్ని వేసుకుని చరచరా అంగలు వేసుకుంటూ వెళిపోయేరు.

వెంకడినితీసుకుని అంతా కళ్లంచేరు కున్నారు. మాలపల్లె గుంటలు రావడానికి సిద్ధం అయేరు. పెదబాబు వాళ్ళనందర్నీ గదమా యించి పొమ్మన్నాడు. కొంతమంది గంగిని వెతుకుతూ వెళ్లేరు.

మొన్న నేదో గసిరేనని శంకపెట్టి 'యిక మీపనిలోకి రానెల్లండే' అనుకుంటూ అందుకే విసురుగా వెళిపోయాడోయి" అన్నారు సుబ్బరాజుగారు, సూరపరాజు గారితో.

"దొంగసొమ్ము దొరుకుతే యిక పాలి కాపుతనం ఎందుకూ?" అని ప్రతాపరుద్రులు ఎత్తిపొడిచేరు.

వెంకడి కళ్లనుండి అశ్రువులు భూమిమీద టప్‌మని రాలేయి. గొంతుకంతా పిడచకట్టుక పోయింది. సుబ్బరాజుగార్ని మిడుతూ మిడుతూ చూస్తూ అలాగే నిలుచున్నాడు.

"చెప్పు ఎక్కడ దాచేవో చెప్పు, చెప్పరా వధవ్వేషాలూ నువ్వూను" సుబ్బ రాజుగారే అడిగారు.

వెంకడి కళ్ళముందు యావత్తూ కారు చీకటిగావుంది. సుబ్బరాజుగారి దగ్గరే తను తల్లిపిల్లాద్రీ నౌకరి చెస్తున్న దిను తనప్పుడే ముప్ఫై సంవత్సరాలబట్టి పనిచేస్తున్నాడు. దొంగననిపించుకున్నాడు? యిప్పుడు వారి పనిలోకి వెళ్ళడంలేదని, తనను పచ్చి దొంగగా జమేసి మాట్లాడతారా?

"పెదరాజుగోరూ! తమర లాగంటారని నా జనమలో అనుకోనేదండి." అన్నాడు.

"గాడిదకొడకా దిగుల్బాజీ కబుర్లు చెప్పక ఎక్కడవుందో చెప్పు మొత్తం పదహారుతులాలు అణా బేడా కాదు, పోతే పోయిందని వూరుకోవడానికి. నువ్వుతీసినట్టు రుజువులన్నీ అవుపిస్తూనేవున్నాయి" అని సూరపరాజుగారు మధ్యలో కలుగజేసు కున్నారు.

"అవునోయి సూరన్నా! గొలుసు వడ్డాణం రెండు జతలగాజులున్నా; బొట్టు పెట్టిలో చిన్న చిన్న వెండి భరిణలవీవున్నా అవి మళ్ళా తీసుకోలేదు సుమా! ఆ పెట్టితో అవన్నీ తోట పెండిదగ్గర బద్దలగొట్టి పారే శాడు, ఆ చూపుచూడు దొంగముఖం వాడూను." అని జగన్నాథరాజుగారు చెప్పినవే ఏకరూ పెట్టారు.

"వీడిలా చెబుతాడా! వుండండి చెప్పి స్తాను" అని సూరపరాజుగారు వెంకడి వీపు మీద పచ్చితాటి మట్టతో బలంగా కొట్టేరు. వెంకడు పారిపోదామన్నా చుట్టూ పది పంది రాజులూ గుడికట్టుకొనున్నారు. తియ్యలేదు మొర్రో! అన్నా ఎవరూ వినంరే. సూరపరాజుగారు అదేపనిగా మట్ట తోనూ కాళ్లతోనూ చేతులతోనూ వెంక డిని కొట్టి కొట్టి అలసిపోయారు

"నూస్తావేటి పెదబాబూ! అందుకోక పిలక" అని ప్రతాపరుద్రులు పెదబాబుని పురికొల్పేరు పెదబాబు మట్టతో వెంకడి వీపు రక్తమయం చేసేడు.

వెంకి డెన్ని కేకలేసినా వారికి దయ పుట్టిందే! లాభం లేదు చెప్పకపోతే ప్రాణాలు నిలువునా పోవలసిందే.

"బాబోయ్ సంపేకండె సిన్నం నాయుడు కళ్లంలో గడ్డి మేటులో ఎట్టేను" అని చెప్పేడు.

"పద ఎక్కడుందో చూపించు" అన్నారు ప్రతాపరుద్రులు.

వెంకడు నడవలేనన్నాడు.

"మాశారా దొంగవేత్తు లేస్తున్నాడు పదండి లాక్కొస్తాను" అని పట్టుకున్నాడు బాబు.

వెంకడు కాళ్లు ఈడదీసుకుని తడుముకుంటూ సిద్ధం అయేడు. అంతా వెంకడిని తీసుకుని చిన్నంనాయుడు కళ్లం దెప్పి మీదకు చేరేరు. నాయుడు కళ్ళంనిండా గడ్డిమేట్లు నిండుగా వున్నాయి. నాయుడు కళ్లంలోనే వున్నాడు. రాజులంతా రావడం చూసి ఎదురుగా వచ్చేడు. చిన్నంనాయుడికి వింతగానే వుంది. ఎందుకీ రాజులంతా యుద్ధానికొచ్చినట్టు వస్తున్నారు. నీటిదగ్గర తగవులు రావటానికి తనది జిరాయితీ, రాజుల్ది మొఖాసాను రెంటికీ వేరే వేరే చెరువులున్నాయి తనెప్పుడూ రాజుల్తో తగవుకి దిగలేదే! వెంకడు మూలుగుతూ కనుపించేడు వెంకడిని కొట్టినట్టున్నారే! ఎందుకు చితకొట్టారు చెప్మా!

"చిన్నంనాయుడూ! చూశావా? వెంకడి ఉద్యోగం! జగన్నాథం అన్నయ్యగారి లోగిల్లో కన్నం వేసి, వస్తువులు తెచ్చి నీ గడ్డిమేట్లో పెట్టాడట!" అన్నారు సూరపరాజుగారు.

చిన్నంనాయుడికంతా అగమ్యగోచరంగా వుంది.

"ఏ మేటులో పెట్టేవు?" జగన్నాథరాజుగారడిగేరు.

"అందులోనే" అని వెంకడొక చుట్టు మేటు చూపించేడు. అంతా గడ్డిమేటు చుట్టూ చేతులు పెట్టి వెతికేరు. ఎక్కడా లేదు మేటు తిరగవేసి ఒక్కొక్క గడ్డిపరకనూ గాలించేరు.

అందులో ఏముంది? గడ్డికుప్ప తిరగవేస్తున్నప్పుడు మాత్రం గోధుమనాగు ఎండిపోయి గడ్డిలో చొచ్చుకుని బయటపడింది ఎవరినీ ఏమీ చెయ్యలేదు కారణంలో వున్నట్టుంది, పడగకూడా విప్పలేదు. పెదబాబు చేతికర్రతో నాలుగు బాదేడు. అప్పుడే చచ్చి వూరుకుంది

ఆ పాముని చూసి ఏదో గుడ్డసంచీ అనీ, అందులోనే పోయిన వస్తువలుంటాయనీ, అనుకున్నారట సూరపరాజుగారు తీరా చూస్తే అది పాము! విషజంతువు! కరవలేదు గాని ఎంత పనయ్యేను!

వెంకడి దొంగతనానికి యింకో ప్రాణం నిలువునా పోవలసిందే వీడి దొంగతనానికి బలైపోవలసిందే. వీడి దొంగవేషాలిక కట్టిపెట్టు లేవు—అని అంతా భగ్గుమన్నారు

అందరిలోనూ వెంకడు దొంగ, గజదొంగ అనే భావం గట్టిగా నాటుకుపోయింది.

వెంకడినంతా కలిసి సుబ్బరాజుగారి కళ్లానికి తిరిగి తీసుకొచ్చేశారు. కళ్లంలో మర్రిచెట్టు ఆకుల్ని గలగల్లాడించింది. ఏపుగా పెరిగిన కొమ్మకు కట్టిన ఉయ్యాల గాలిలో వూగింది.

వెంకడి రెండుకాళ్ళూ కట్టి కాళ్లు మీదకూ శిరస్సు కిందకూ వేలాడగట్టించేరు పెదబాబు చెట్టెక్కి తాడు మీద మీదకు లాగి వెంకడిని అటు ఆకాశానికీ యిటు భూమికీ కాని విధంగా ఆడించేడు.

సూరపరాజుగారు ఉగ్రరూపం దాల్చి వీరావేశంతో వెంకడిని అలావుండగానే వళ్ళంతా హూనం చేసేరు. పెదబాబు గాలిలో వూపుతూ బలంగా పెరిగి బ్రహ్మరాక్షసి కథలో వున్న మర్రిచెట్టువంటి ఆ మర్రిచెట్టు మానుతో వెంకడి బుఱ్ఱ ఢీకొట్టించేడు. అమానుషమైన ఆ బాధను భరించలేకపోయేడు వెంకడు ఎన్నో కేకలు వేసేడు.

"నా నెరగను బాబో! నా నెరగను తండ్రో! రచ్చించండి రాజుగోరో! నా నేరము ఎరగను భగమంతుడా!" అని రోదన ప్రారంభించి బుద్ధని లా రిగా కాలొప్పేయాడు. రక్తం శిరస్సుకు ప్రవహించి మైకం కమ్ముతుస్తూ, బాధ భరించ శక్యం కావటంలేదు ఏమున్నదీ కనుపించడంలేదు. శరీరం మర్రికొమ్మ నుండి అటూ ఇటూ వూగుతుంటే వాడికొక్క భగవంతుడే గోచరిస్తున్నాడు.



రాజారాణి (భువనేశ్వరం)

ఫొటో: కరీముదీన్‌ఖాన్ — కటక్

ముక్కు చితికి రక్తం ప్రవహిస్తూంటే సొమ్మసిలిపోయేడు.

గంగి నెత్తిన కట్టెలమోపుతో గుడిశ చేరుకుంది. మాలపల్లె యావత్తూ వెంకడివిషయం పాక్కిపోయింది. వెంకడిని దూరంనుంచి చూసి హడలెత్తిపోయిన పిల్లంతా గంగితో "రాజులు వెంకిడిని కళ్ళంలో వున్న మర్రి చెట్టుకి కట్టి ఉరిపోసే'రని చెప్పేరు

గంగి హృదయం భిగ్గుమంది. లోకం అంతా నిద్రపోతున్నట్టయింది, కళ్లు చీకట్లు కమ్మేయి, గుండెలు బాదుకుంటూ కళ్లం వైపు పరుగెత్తింది. గంగిని అనుసరిస్తూ మాలపల్లె యావత్తూ కదిలింది.

వెంకడిని అక్కుపక్షిలా అక్కడే వుంచి "ఎక్కడ వస్తువులు దాచాడో చెప్పేవరకు కట్లు విప్పకండి" అని నూరపరాజుగారు వెళిపోయేరు. మిగిలిన రాజులంతా ఒక్కొక్కరే జారుకున్నారు. వెంకడి బొందిలో ప్రాణం వున్నదీ లేనిదీ చెప్పడం కష్టమే.

గంగి గొల్లున ఏడుస్తూ కళ్లం దిబ్బమీద అడుగుపెట్టింది, గంగితో వచ్చిన మాలపల్లె జనం యావత్తూ భయంతోనూ, విస్మయంతోనూ వణికిపోయింది. వెంకడి కట్లువిప్పి ముఖంమీద నీళ్ళు చల్లేరు.

వెంకడి కన్నెల్లి గడిచినా ఎప్పుడూ ఎవరి చేతా పల్లెత్తుమాట పడలేదు. వెంకడెప్పుడూ మాలపల్లె రచ్చరాయిమీదనైనా సడుం వాల్చలేదు. ఎప్పుడూ రాజుగారి సేరిలోనో, తన పాకలోనో పడివుండేవాడు. ఒకరి వూసూ జోలీ ఎప్పుడూ పట్టించుకునేవాడు కాదు. ఆ వెంకడికి యీ శిక్ష!

వెంకడింకా ఊపిరి తీస్తున్నాడు; బ్రతికే వున్నాడు.

"యింత గోరం ఏనాడన్నా వుందా! రాజులు మతులు పోనాయి, వుట్టి పున్నానికి ఆడి జీవాలు తీసినారు" అన్నాడు రావుడు.

"అలా వొల్లకుంటే ఎనాగెయ్, ఏదో వొకటి సెయ్యాల గని" అన్నాడు.

"మునసబునాయుడు గుమ్మంమీనొడీసి అరిసే అడుగుదాం పదండెహే" అని రావుడో నిర్ణయానికొచ్చేడు.

అంతా కలిసి వెంకడిని మునసబునాయుడు అరుగుమీదకు చేర్చేరు. గంగి చంటిబిడ్డడితో వెంకడిమీదపడి ఏడుస్తోంది. మునసబువచ్చి అంతా తెలుసుకున్నాడు. కానైతే ఏమి చెయ్యడమూ పాలుపోవడం లేదు.

మునసబు రాజుల చేతిలో మనిషి. వారి పలుకుబడీ మునసబునాయుడి తండ్రి తాతల నుండీ వస్తూనే వుంది. యిప్పుడీ వెంకడినీ మాలపల్లెనూ వెంటబెట్టుకుని కచేరిలకూ పోలీసుస్టేషన్లకూ తిరగడం ఎలాగ? రాజులంతా తనమీద కట్టుకడితే చాలగలడా? ఆలోచించేడు. వెంకడు తన గుమ్మంలో ప్రాణాలువిడుస్తే? ప్రభుత్వం కొలువు వుంటుందా! అధికార్లు వూరుకుంటారా? మాలపల్లె యావత్తూ గుమ్మంముందుపడి కాసుక్కూర్చున్నారే. ఏమయితే అదే అయిందని వెంకడిని ఆసుపత్రికి డోలీకట్టించి తీసుకెళ్ళేడు.

వెంకడిని మునసబునాయుడుపట్నం ఆసుపత్రికి పట్టించుకెళ్ళేడని, పోలీసు రిపోర్టు కూడా యివ్వవచ్చుననీ నూరపరాజుగారికి తెలిసింది. వెంటనే నలుగురిరాజుల్నీ చావిట్లో సమావేశపరిచేరు.

"యిప్పుడు కర్తవ్యం ఏమిటి? వెంకడి ప్రాణాలమీద కొచ్చిందిట. మునసబు ఆసుపత్రికి మోయించుకెళ్లేడు. వాడు చస్తే ఎలా వస్తుందో! ఆలోచించండి" అని "ఎజండా" వేసేరు.

పెదరాజుగారు నలుగురిలోనూ పలుకుబడీ కలిగిన వ్యక్తి. ఆఫీసర్లనందరినీ ఆయనకు బాగా తెలుసు. ఆయన వ్యవహారాల మీద కర్నూలు వెళ్లేరు. స్వతంత్రించి ఏపనైనా చెయ్యడానికి తక్కినవాళ్లకు చేతకాదాయె. యిప్పుడే వచ్చింది, యీ అఘాయిత్యమూను! ఏమిచెయ్యడం?

అంతా ముఖముఖాలు చూసుకున్నారు.

"మీరేం భయపడకండి అన్నీ నేను చూస్తాను" అని పక్క్రరాజు లేచేడు. పకీరు అందరికంటే కొస్త బుద్ధి వుపయోగించే మనిషి. అంతా అతనివైపు ఆశతో చూసేరు.

"మనిషి రెండొందలచొప్పున యివ్వండి. డబ్బులేకుండా పని జరగదు" అన్నాడు, పకీరు.

"అవును. డబ్బుండాలి" నూరపరాజుగారు ఖాయపర్చేరు.

అందరి ముఖాలు వెలవెలబోయేయి. నాదగ్గర రొఖ్ఖం లేదంటే నావద్దలేదని, అంతా అన్నారు.

"షావుకారిదగ్గర అంతాకలసి మొత్తంగా నోటురాస్తే అదేవస్తుంది" అన్నాడు పకీరు.

అందరికీ అది బాగున్నట్టే తోచింది. షావుకారు వచ్చేడు. వున్నపాళంగా రెండు వేలు కావాలన్నారు.

"నూటికి పదిరూపాయలిచ్చినా తక్షణం జతపడ్డం కష్టమే" అని బెట్టులేసేడు. పరిస్థితులన్నీ విని నూటికి ఐదురూపాయలవడ్డీ నిర్ణయించుకుని పత్రాలు వ్రాయించి పుచ్చుకుని మరీ యిచ్చేడు.

పక్క్రరాజు సొమ్ము పట్టుకుని సైకిలుమీద వెళ్లేడు.

హాస్పటిల్లో డాక్టరుగారు కేసు ఎక్కడి నుండి వచ్చింది తెలుసుకున్నారు.

పెదరాజుగారు ఆయనకు చిరపరిచితులే. వెంకడిని పరీక్షించి మందులువేసి కట్లు కట్టేరు. వెంకడికి ఊపిరాడింది. డాక్టరుగారికి ధైర్యం చిక్కింది.

మునసబుని పోలిసు రిపోర్టు యివ్వమని రావన్న తొందర చేసేడు. మునసబు ఆలోచనలతో మొత్తుకుంటున్నాడు.

కాలం ఆగలేదు.

పక్క్రరాజు రానేవచ్చాడు.

"ఎలా వుంది మునసబూ?" అనుకుంటూను.

"డాక్టరుగారు యింజక్షన్ యిచ్చేరు, ఏమీ చెప్పలేదు" అన్నాడు మునసబు.

పకీరు డాక్టరుగారితో విషయాలన్నీ చెప్పేడు, డాక్టరుగారు ధైర్యంచెప్పి జాగ్రత్తగా వుండమని వెళిపోయేరు.

పకీరు రావన్నను పిలిచేడు, మునసబు అందరినీ కూడగట్టుకొచ్చేడు. పకీరు రావన్న చేతిలో పది పులిబుఱ్ఱ లుంచేడు.

"నా కెందుకు బావూ? యిదంతాను," అని అన్నాడేగాని డబ్బు చేతిలో నేవుంది.

"వాళ్ళ నందరినీ తీసుకెళ్లి తిళ్లు పెట్టించు తరవాత మాద్దాం, నేనూ మునసబూ పోలీసు స్టేషనుకి వెళ్ళి రిపోర్టు యిచ్చివస్తాం" అని చెప్పేడు పకీరు.

రావన్న నమ్మినదీ లేనిదీ తెలియదుకాని, మెదలకుండా అందరినీ కూడగట్టుకుని హోటలుకి వెళ్లేడు.

పకీరూ, మునసబూ "మిలతరీ రాజుల

గడియారం, వెలగలవస్తువులు రు 4/-లకే!!!

మనోహరమైన సువాసనగల మా పుష్పరాజ్ హేర్ ఆయిల్ 4 సీసాలు రు. 4/-లకు కొన్నవారికి నూనెతో కూడా యీ క్రింది వస్తువులు పంపబడును. ఒక 200 అడుగుల ఫోకస్ గల నికిల్ కేసు టార్చిలైట్, ఒక గోల్డుక్లిప్పు అమెరికన్ ఫౌన్ టెన్ కలము, ఒక సిగరెట్ లైటర్, ఒక సన్ గాగిల్సు కంటిఅద్దాలు, ఒక చేతిసంచి, ఒక అందమైన చిన్న డోలి రిస్టువాచి, లేక ఒక నికల్ కేసు దిట్టమైన మిషనుగలిగి సరియైన గంటచూపే పాకెట్ వాచి. పోస్టేజి రు. 1-12-0. ఇంగ్లీషులో ఉత్తరాలు వ్రాయాలి. వెంటనే ఆర్డరు చేయండి.

Britania Store (D. 3) 103. Hari Ghosh Street, CALCUTTA.

భోజన హోటల్లో" పులావు తిని త్రేన్చు కుంటూ వచ్చేరు.

గంగి వెంకడి వంటి పెట్టుకు నేవుంది. పచ్చి మంచినీరు కూడా ముట్టలేదు.

రాత్రి ముదిరింది.

వెంకడికి లౌకిక చింతన తిరిగి ఏర్పడే సరికి బళ్లున తెల్లవారింది.

గంగి కప్పుడే కునుకుపట్టినట్టుంది. చిన్న గుంటడు తల్లి శిరాన్ని కరమకొని కలలు కంటున్నట్టున్నాడు. గంగి ముఖంమీద కన్నీటి చారలు వెంకడికి స్పష్టంగా అవు పించేయి. భౌతికంగా పడ్డ యాతనంతటి కంటే యీ కన్నీటి చారలతని కెంతో దుఃఖం కలిగించేయి. పిల్లలమీదకు మనస్సు పోయింది తనేదో ఘోరం చేసినట్టు బాధ పడ్డాడు, తల తిరిగిపోయింది. ఆసుపత్రి వరండాలో వరుసగా మంచాలమీదనున్న రోగుల మూలుగులు అస్పష్టంగా వినిపించేయి. చిన్న మగత కమ్మింది మళ్లా జ్ఞప్తి పోయింది.

పకీరు ఉదయాన్నే గ్రామం వచ్చేడు. అందరూ అతని చుట్టూ ఆత్రుతతో మూగేరు.

"డబ్బు మంచినీళ్ళలా ఖర్చుపెట్టేను అందర్నీ కట్టేశాను, వెంకడి మాట రిపోర్టు యిస్తానన్నాడు, ఐదువందలిచ్చి ఆపు చేశాను" అని చెప్పుకుపోతున్నాడు. అంతా నోళ్లు తెరచి ఆలకించేరు, వెంకడు బ్రతికి వున్నందుకూ, అపద తప్పినందుకూ, స్థిమిత పడ్డారు. పకీరు తిరిగి పట్నం వెళిపోయేడు.

కొంతమంది రాజులుకూడా పట్నం వెళ్లేరు, ఆసుపత్రిలో వెంకడిని చూసి చింతించేరు, గంగి అతి బలవంతంమీద గుక్కెడు గంజి త్రాగింది. మనస్సు కుదుట పడ్డేదు. గురవడు వచ్చేడు, తండ్రినీ తల్లినీ చూసి బావురుమన్నాడు. గంగి హృదయం నీరయింది.

రాజులంతా గంగి నోదార్చేరు. పిల్లల నిద్దరినీ సీతకి వప్పజెప్పమని, వేళ మంచిది కాదు ఏదో అయింగనీ పరిపరి విధాల చెప్పేరు.

తిరిగి గ్రామం పోక, మధ్యలో క్రొత్త తెలుగు చిత్రం ఆడుతుందని చూసి పోదామని ఆగిపోయేరు.

* * *

సంధ్యవేళ పట్నంనుంచి ఎఱ్ఱాబత్తుడు గ్రామంలో కొచ్చేడు, చావిడ్లో సూరప రాజుగారూ, జగన్నాథరాజుగారూ కూర్చొనున్నారు.

ఎఱ్ఱాబత్తుడు వస్తూనే "కొంప మునిగి పోయింది బాబయ్యా! ఎంకడాసుపత్రిలో ప్రాణాలొదిలేసినాడు, పోలీసోళ్ళు గాలేసినారు, అడ్నికోస్తన్నారు కూడాను, నాను మాత్తరం పారొచ్చినాను" అని విన్నవించేడు. రాజులిద్దరి ప్రాణాలూ నిలువునా ఎగిరి పోయినట్టు అదిరిపడ్డారు. నిర్ఘాంతపోయేరు.

విషయం అందరిలోపుల్లోనూ పాకిపోయింది

పట్నంవెళ్ళిన రాజులంతా జెయిళ్ళ కటకటాలలోనుంచి గజాలకు బుఱ్ఱలు కొట్టుకుంటున్నట్టు, కూనీకేసు విచారణ జరిగి పోయి అందరినీ నల్లటి ముసుగుల్తో ఉరి త్రాటిముందుకు తీసుకువెళుతున్నట్టు వాళ్లు "అమ్మా!" అని కేకలు వేస్తున్నట్టు వూహించుకుని; ఆడవాళ్లంతా వింతవింత స్వరాల్తో రాగాలు పెట్టి, ఏడుపుల్తోనూ పెడబొబ్బలతోనూ లోవుళ్లన్నిటినీ ఎగర గొట్టేరు.

భరించ శక్యంగాని వింతప్రకృతి అక్కడ తాండవించింది. అది కొన్ని క్షణాలుకాదు గంటలు కొనసాగింది సినిమాచూసి రాజులంతా పదిగంటలరాత్రికి నిక్షేపంలా యిళ్లకు చేరుకున్నారు. ఆ అంకం ముగిసింది. ఎఱ్ఱాబత్తుడు పుకారు పుట్టించేడని తిట్టుకున్నారు. అన్ని ముఖాలూ వికసించేయి రాజులు చేతులను మీసాలమీదకు పోనిచ్చేరు. చీకటి గాఢంగావున్నా అందరి మనస్సుల్లోనూ వెలుగులు ప్రకాశించేయి.

గంగి పదిరోజులూ పట్నం ఆసుపత్రిలో నేవుండి వెంకడిని బ్రతికించుకుంది. పకీరు డాక్టరుగారిఫీజు చెల్లించి వెంకడిని జటకాబండిమీద పంపించేడు.

వస్తూన్నప్పుడు గంగి అడిగింది. "అయితే నువ్వొతీస్తే ఆ బంగారం యాడెట్టినావేఁ" అని.

వెంకడికి వళ్లు మండెక్కిపోయింది.

"నువ్వుకూడా నన్ను దొంగకిందే జమేసినావటే?" అన్నాడు నిట్టూరుస్తూను.

గంగి ఎందుకన్నానా అని నొచ్చుకుంది. వెంకడికు దెబ్బముందు నులకమంచం గులిపి రావు జొచ్చివేసేడు. పిల్లలు కలుగురూ మంచంఎక్కి వెంకడిని తడుముకుంటూ మురిసిపోయేరు.

రుద్రరాజుగారు పట్నంవెళ్లి తిరిగొచ్చేరు. వస్తూనే చావిట్లోకొచ్చి పడ్డారు. నలుగుర్నీ కేకలేసి పిలిచేరు, జగన్నాథం పెద్దకుమారుడు బంగారం బాబు ఎక్కడున్నాడో పిలమన్నారు. ఎక్కడా పత్తాలేదు. ఏ మాలవిడితోట పెండెల్లోనో వుండివుంటాడు, రహస్యం బయటపడింది, ఆ పోయిన వస్తువులు మార్వాడీదగ్గర వున్నాయట!

రుద్రరాజుగారు షావుకారికి జాయింటుగా వ్రాసిన ప్రోనోటుబాకీ చెల్లించడానికని వున్న నాలుగు సరుకులూ తాకట్టు పెట్టడానికి వెళితే తెలిసింది.

జగన్నాథరాజుగారి కొడుకే నాలుగు వందలకు తాకట్టు పెట్టాడట!

సుబ్బరాజుగారు దిగ్గున లేచేరు. అంతా నిర్ఘాంతపోయి చూసేరు.

ఆయన తిన్నగా మాలపల్లె వెళ్ళేరు. వెంకడు అమాయకుడని రుజువయింది.

వెంకడిని స్వయంగా సుబ్బరాజుగారే సేరీకి రమ్మని పిలిచేరు వెంకడు పాలికాపుతనంలో తిరిగి ప్రవేశించేడు. సుబ్బరాజుగారు వెంకడిచేత గేదెను దూడపెయ్యల్ని ఆదివారం సంతకు తోలించుకు వెళ్లేరు.

బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మాసువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును. ఉన్మాదము. తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0; 3 సీసాలు రు. 8-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H. O) P O Rajdhanwar (H Bagh)

కౌంట్ ఆఫ్ మాంట్‌క్రిస్టో

అనువాదం :

సూరంపూడి సీతారావ్

రెండు భాగములు

ఒక్కొక్క భాగం రు. 3-8-0

ఆంధ్రగ్రంథమాల,

మద్రాసు-1.

మీ నిత్యావసరములకు కావలసిన ఔషదము, తేనె, పండ్లపొడి, ఫినాయిలు, యూకలిప్టస్ ఆయిలు సప్లయిలకు :

శ్రీ వత్స, మద్రాసు-30.

ప్రఖ్యాతమైన నంజన్‌గూడు సంధ్రసాది వారి

అగత్యమైన కుటుంబ ఔషధములు

కాస్మస్ — కస్తూరి మాత్రలు...సీసా 0-6-0

కర్జిక్ — గోరోజన మాత్రలు... 0-8-0

బాలక్స్ — విరేచనమగుటకు మాత్రలు... 0-6-0

మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు

యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.

★ సామంతం ★

షావుకారి అప్పు తీర్చకపోతే వడ్డీ పెరిగి పోదూ! అందుకని గొర్రెలను సంత చేసేరు. అమ్మకం అయిపోయేయి. రాజుగారు జట్కామీద వెళిపోయేరు.

వెంకడు కాళ్ళీడ్చుకుంటూ కళ్ళం చేరు కున్నాడు. కట్టుతాళ్ళూ, కన్నెలూ, మట్టి చెంబుతో అలా జాగ్రత్త చేసేడు. సూర్యుడింకా పడమటకొండలమీదకు దిగలేదు.

వెంకడు గడ్డి బుంగా బొరిగా పట్టుకుని గరువుమీద పచ్చపరకలు గీకి తేవడానికి వెళిపోయేడు. షావుకారి గొర్రెల్లో పశువు లెంగు కలా క్షీణించిపోయేరో? వెంకడి కర్థమయిందీ లేనిదీ చెప్పడం కష్టమే. ★



ఇండియాలో తయారుచేయబడినది L. 252-X52 TL